# తెలుగు సామెతలు



మహాకవి
శ్రీ గురజాడ అప్పారావు

సంపాదకుడు
డాక్టరు వెలగా వెంకటప్పయ్య

బాలలలో, యువతలో, పెద్దలలో
వ్యవహార జ్ఞానాన్ని, లోకరీతిని, నీతిని,
సంప్రదాయాలను, సదాచారాలను తెలిపే
పదిహేను వేల సామెతల సమాహారం.

పాత బంగారం 3

# తెలుగు సామెతలు

(సుమారు 30 వేల కమ్మని సామెతలు, కఠిన పదాలకు అర్థాలు,
విశేషాలు, వివరణలతో సహా)

సంపాదకుడు

**డాక్టరు వెలగా వెంకటప్పయ్య** పిహెచ్.డి

ప్రచురణ

**నవరత్న బుక్ హౌస్**

అరండల్ పేట, విజయవాడ 520 002

**తెలుగు సామెతలు**

సంపాదకుడు
**డాక్టర్ వెలగా వెంకటప్పయ్య** పిహెచ్. డి.

ముఖచిత్రం
**వాసు**

© **నవరత్న బుక్ హౌస్**

**కీర్తి గ్రాఫిక్స్**

400/-

# విషయసూచిక


1 తేనె సొనల తెలుగు సామెతలు 5

2 సామెతలు–స్వరూప స్వభావాలు

– అక్కిరాజు రమాపతిరావు 10

3 **తెలుగు సామెతలు** 37

4 కెప్టెన్ కార్ సేకరించిన తెలుగు సామెతలు 461

5 సంస్కృత సామెతలు 511


## సామెతలకు పర్యాయ పదాలు

చాటువలు, ఛలోక్తులు, జనశ్రుతులు, జాతీయాలు, నానుడులు, లోకోక్తులు, నుడికారం, మారులు, న్యాయాలు, వాక్యాలు, సమతలు, సమ్యతలు, సామితలు, సామెతలు, సాటవలు, సాటువులు, సుద్దులు, సుభాషితం.

# తెలుగు సామెతలు

## అ

అంకణం నేలచాలు హాయిగా బతకడానికి. (నలుచదరపు స్థలం)

అంకెఅయితే గొంగెడు తెమ్మన్నానుగాని మంచెగుంజలపాలు కమ్మన్నానా !

అంకెళ్ళ పడిపోయిన అత్తగారూ, అరిశలు కావాలా అని కోడలు అడిగిందట.

అంకెకురాని ఆలిని, ఆరుగురు పిల్లల తల్లయినా విడవాలి. (వశం కాని)

అంకెకురాని ఆలు, కీలెడలిన కాలు ! (వశం కాని)

అంకెలేని కోతి లంకంతా చెరచింది.

అంగట్లో అన్నీ ఉన్నవి; అల్లుని నోట్లో శని ఉంది.

అంగట్లో అన్నీ ఉన్నాయి, కాని అయ్య జేబుఖాళీ.

అంగట్లో అష్ట భాగ్యం; అమ్మ నోట్లో శనేశ్వరం.

అంగట్లో అష్ట భాగ్యం; అల్లుని నోట్లో శనేశ్వరం.

అంగట్లో అరువు; తలమీద బరువు !

అంగట్లో ఎక్కువైతే ముంగిట్లోకి వస్తుంది.

అంగట్లో బెల్లం – గుళ్లో లింగానికి నైవేద్యం !

అంగడి అమ్మి గొంగడి కప్పుకొన్నట్లు.

అంగడి బొమ్మ గొంగడి కొన్నట్లు.

అంగడిలో బింగుడు దొరకదా. (చిల్లర నాణేలు)

అంగడి బియ్యం, తంగడి కట్టెలు.

అంగడి వీధిలో అబ్బా అంటే, ఎవరికి పుట్టినావురా కొడుకాఅన్నట్టు.

అంగడంబట్టి గొడ్డు, వంగడంపట్టి బిడ్డ. (జాతి)

అంగలూరువారూ, అరవలులేని ప్రాంతం ఉంటుందా?

అంగవస్త్రం గుడ్డ, అందులోకీ చాలదు.

అంగాన ఆట సాగితే మద్దెలకానికి బయట పెట్టిందట !
అంగిట బెల్లం; ఆత్మలో విషం.
అంగిటిలో విషం; మున్నాలిక తియ్యదనం. (నాలుక ముందు)
అంచు డాబేకాని, పంచెడాబు లేదు.
అంటక ముట్టక దేవరకు పెడుతున్నాను - ఆశ పడకండి బిడ్డల్లారా !
అవతలకి పొండి అన్నదట !
అంటనప్పుడు ఆముదం రాచుకొన్నా అంటదు.
అంటూ ముట్టరాని అగ్రహారంవలె.
అంటు కాయ కర్రు, ఆడు బొట్టే కొర్రు
అంటుకోను ఆముదం లేకుంటే మీసాలకు సంపెంగ నూనె.
అంటూబొడ్డూ, ఆవుతలా ఎద్దుకూ, జారుబొడ్డూ చనుకట్టూ ఆవుకు !
అంటూసొంటు ఆసాదివానిది; రట్టూ రవ్వా గంగానమ్మది !
అంటూ సొంటూ లేని కోడలు
అంటే ఆరడి అవుతుంది; అనకుంటే అలు అవుతుంది.
అండలుంటే కొండలు దాటవచ్చు.
అండలేని ఊళ్ళో ఉండదోషం, ఆశ లేని పుట్టింట అడుగ దోషం.
అంతంతవాణ్ణి చూస్తే ఆవుపెయ్యే కుమ్మ వస్తుంది !
అంత ఉరిమినా ఇంతేనా కురిసేది !
అంతఃపురం బతుక్కు ఆకాశమే కావాలి.
అంతకు ఇంతయింది; ఇంత కెంతవుతుందో ! ఇంత కింతే.
అంతకుట్టూ వస్తుందిగాని అక్షంతకుట్టు రాదు; తీర్పుకుట్టు వస్తుంది గాని, దిబ్బ కుట్టు రాదు.
అంతకు తగిన గంత, గంతకు తగిన బొంత.
అంతనాడు లేదు, ఇంతనాడు లేదు, సంతనాడు పెట్టింది ముంతంత కొప్పు.
అంతమాత్రమా కొడుకా చెవులుపట్టుక తడవేవు ! అన్నట్లు.
అంతమాత్ర ముంటే దొంతులతో కాపురం చేయనా? (గుండల వరుస)

అంతంలేని చోటు లేదు, ఆదిలేని ఆరంభం లేదు.

అంతర్వేదికి అవతల అసలే ఊళ్ళు లేవు !

అంత్యనిష్ఠురంకన్న ఆదినిష్ఠురం మేలు.

అంతా అయిన తరువాత ముద్రపిండికాడా?

అంతా అయిన తరువాత రంతు. (తగదా)

అంతా అయినవాళ్లే, మంచినీళ్లు పుట్టవు.

అంతా ఆర్దం అమ్మితే అత్తను కానక కోడలు ముత్తుం అమ్మింది.

(ఆరు తూములు, మూడు తూములు)

అంతా తెలిసినవాడు లేడు, ఏమీ ఎరుగనివాడు లేడు.

అంతా మావాళ్ళే, అన్నానికి రమ్మన్నవారు లేరు.

అంతా మావాళ్ళే, అన్నానికి కబురు లేదు.

అంతా వట్టిది, పట్టుతెరలే !

అంతా శ్రీవైష్ణవులే కాని బుట్టెడు రొయ్యలు ఏమైనాయో!

అంతూ ఇంతూ కుంతికొడుకులకు రాజ్యం లేదు.

అందం ఉంటే అయినా అదృష్టం ఉండొద్దా ?

అందంకోసం పెట్టిన సొమ్ము ఆపదలో అక్కరకు వచ్చినట్లు.

అందంచందం నావంతు, ముద్దు మురిపెం నీవంతు.

అందంచందంలేని మగడు మంచంనిండా ఉన్నట్లు.

అందం చిందినట్లు, నాగరకత నష్టమైనట్లు.

అందంలో పుట్టిన గంధపుచెక్క, ఆముదంలో పుట్టిన మడ్డి.

అందముంటే ఆయెనా అదృష్ట ముండాలి.

అందతుకుల మగవానికి చీకుల మొలతాడు. (మొగానికి)

అందినది తీయన అందకుంటే పుల్లన.

అందని కాయలకు ఆశపడరాదు.

అందని గోచి, చీకుల మొలతాడు.

అందని ద్రాక్షపండ్లు (పళ్లు) పుల్లన.

(పుట 47), 'దున్ననివాడికి మడి యెందుకు యేలకపోయిన వానికి పెళ్ళా మెందుకు' (పుట 47), 'తల్లిపోలిక కూతురి కొస్తాది కాని కోడలి కెందుకొస్తాది' (పుట 48), 'పడుచుకున్న ఇట్టు తుడుచుక పోతాది' (పుట 47), 'బడాయికి బచ్చలకూర తినబోతే తోటకూర' (పుట 58), సంసారం గట్టి మెడ ఒటి (పు. 58), 'మొకం తేటా మొల గజ్జీ' (పు. 77) మొదలైన సామెతలు ఎన్నో దగాపడిన తమ్ముడు నవలలో చూడవచ్చు.

'లోకుల రసనలె ఆకులుగా నుండు నట్టి యవివో కవితల్' అని సంకు సాలనృసింహ కవి చాటించడంలోని పరమార్థం ఇదే. ఆధునిక యుగ సాహిత్య ప్రవర్తకులైన తిరుపతి వెంకటకవులు గద్యంగాని పద్యంగాని సామెతలు కోకొల్లలు ప్రయోగించడమనే హృద్య గుణ విశిష్టంగానే తమ రచనలు వన్నెకెక్కేట్టు చేశారు.

*అక్కిరాజు రమాపతిరావుగారికి కృతజ్ఞతలతో...*

*(తెలుగు సామెతలు – సాంఘిక జీవితం గ్రంథం నుంచి)*

# తెలుగు సామెతలు

## అ

అంకణం నేలచాలు హాయిగా బతకడానికి. (నలుచదరపు స్థలం)

అంకెఅయితే గొంగెడు తెమ్మన్నానుగాని మంచెగుంజలపాలు కమ్మన్నాన్నా !

అంకెళ్ళ పడిపోయిన అత్తగారూ, అరిశలు కావాలా అని కోడలు అడిగిందట.

అంకెకురాని ఆలిని, ఆరుగురు పిల్లల తల్లయినా విడవాలి. (వశం కాని)

అంకెకురాని ఆలు, కీలెడలిన కాలు ! (వశం కాని)

అంకెలేని కోతి లంకంతా చెరచింది.

అంగట్లో అన్నీ ఉన్నవి; అల్లుని నోట్లో శని ఉంది.

అంగట్లో అన్నీ ఉన్నాయి, కాని అయ్య జేబుఖాళీ.

అంగట్లో అష్ట భాగ్యం; అమ్మ నోట్లో శనేశ్వరం.

అంగట్లో అష్ట భాగ్యం; అల్లుని నోట్లో శనేశ్వరం.

అంగట్లో అరువు; తలమీద బరువు !

అంగట్లో ఎక్కువైతే ముంగిట్లోకి వస్తుంది.

అంగట్లో బెల్లం – గుళ్లో లింగానికి నైవేద్యం !

అంగడి అమ్మి గొంగడి కప్పుకొన్నట్లు.

అంగడి బొమ్మ గొంగడి కొన్నట్లు.

అంగడిలో బింగుడు దొరకదా. (చిల్లర నాణేలు)

అంగడి బియ్యం, తంగడి కట్టెలు.

అంగడి వీధిలో అబ్బా అంటే, ఎవరికి పుట్టినావురా కొడుకాఅన్నట్టు.

అంగడంబట్టి గొడ్డు, వంగడంపట్టి బిడ్డ. (జాతి)

అంగలూరువారూ, అరవలులేని ప్రాంతం ఉంటుందా?

అంగవస్త్రం గుడ్డ, అందులోకీ చాలదు.

అంగాన ఆట సాగితే మద్దెలకానికి బయట పెట్టిందట !
అంగిట బెల్లం; ఆత్మలో విషం.
అంగిటిలో విషం; మున్నాలిక తియ్యదనం. (నాలుక ముందు)
అంచు డాబేకాని, పంచెడాబు లేదు.
అంటక ముట్టక దేవరకు పెడుతున్నాను – ఆశ పడకండి బిడ్డల్లారా !
అవతలకి పొండి అన్నదట !
అంటనప్పుడు ఆముదం రాచుకొన్నా అంటదు.
అంటూ ముట్టరాని అగ్రహారంవలె.
అంటు కాయ కర్రు, ఆడు బొట్టే కొర్రు
అంటుకోను ఆముదం లేకుంటే మీసాలకు సంపెంగ నూనె.
అంటూబొడ్డూ, ఆవుతలా ఎద్దుకూ, జారుబొడ్డూ చనుకట్టూ ఆవుకు !
అంటూసొంటు ఆసాదివానిది; రట్టూ రవ్వా గంగానమ్మది !
అంటూ సొంటూ లేని కోడలు
అంటే ఆరడి అవుతుంది; అనకుంటే అలు అవుతుంది.
అండలుంటే కొండలు దాటవచ్చు.
అండలేని ఊళ్ళో ఉండదోషం, ఆశ లేని పుట్టింట అడుగ దోషం.
అంతంతవాణ్ణి చూస్తే ఆవుపెయ్యే కుమ్మ వస్తుంది !
అంత ఉరిమినా ఇంతేనా కురిసేది !
అంతఃపురం బతుక్కు ఆకాశమే కావాలి.
అంతకు ఇంతయింది; ఇంత కెంతవుతుందో ! ఇంత కింతే.
అంతకుట్టూ వస్తుందిగాని అక్షంతకుట్టు రాదు; తీర్పుకుట్టు వస్తుంది గాని, దిబ్బ కుట్టు రాదు.
అంతకు తగిన గంత, గంతకు తగిన బొంత.
అంతనాడు లేదు, ఇంతనాడు లేదు, సంతనాడు పెట్టింది ముంతంత కొప్పు.
అంతమాత్రమా కొడుకా చెవులుపట్టుక తడవేవు ! అన్నట్లు.
అంతమాత్ర ముంటే దొంతులతో కాపురం చేయనా? (గుండల వరుస)

అంతంలేని చోటు లేదు, ఆదిలేని ఆరంభం లేదు.

అంతర్వేదికి అవతల అసలే ఊళ్ళు లేవు !

అంత్యనిష్ఠురంకన్న ఆదినిష్ఠురం మేలు.

అంతా అయిన తరువాత ముద్రపిండికాడా?

అంతా అయిన తరువాత రంతు. (తగదా)

అంతా అయినవాళ్లే, మంచినీళ్లు పుట్టవు.

అంతా ఆర్దం అమ్మితే అత్తను కానక కోడలు ముత్తుం అమ్మింది.
(ఆరు తూములు, మూడు తూములు)

అంతా తెలిసినవాడు లేడు, ఏమీ ఎరుగనివాడు లేడు.

అంతా మావాళ్ళే, అన్నానికి రమ్మన్నవారు లేరు.

అంతా మావాళ్ళే, అన్నానికి కబురు లేదు.

అంతా వట్టిది, పట్టుతెరలే !

అంతా శ్రీవైష్ణవులే కాని బుట్టెడు రొయ్యలు ఏమైనాయో!

అంతూ ఇంతూ కుంతికొడుకులకు రాజ్యం లేదు.

అందం ఉంటే అయినా అదృష్టం ఉండొద్దా ?

అందంకోసం పెట్టిన సొమ్ము ఆపదలో అక్కరకు వచ్చినట్లు.

అందంచందం నావంతు, ముద్దు మురిపెం నీవంతు.

అందంచందంలేని మగడు మంచంనిండా ఉన్నట్లు.

అందం చిందినట్లు, నాగరకత నష్టమైనట్లు.

అందంలో పుట్టిన గంధపుచెక్క, ఆముదంలో పుట్టిన మడ్డి.

అందముంటే ఆయెనా అదృష్ట ముండాలి.

అందతుకుల మగవానికి చీకుల మొలతాడు. (మొగానికి)

అందినది తీయన అందకుంటే పుల్లన.

అందని కాయలకు ఆశపడరాదు.

అందని గోచి, చీకుల మొలతాడు.

అందని ద్రాక్షపండ్లు (పళ్లు) పుల్లన.

అందని పూలు దేవుని కర్పణ !
అందని మాని పండ్లకు ఆశపడ్డట్లు. (ప్రాని)
**అందనిమాని పండ్లకు అర్రులు సాచినట్లు.** (ప్రాని)
అందముంటే సరా అదృష్టం ఉండొద్దూ.
అంతంత బీరకాయ కర్దసేరు మసాళా.
అందని గోచీ చీకుల మొలతాడు.
అందరమ్మా అంటే పొందరమ్మా అన్నట్లు.
అందరికన్న తాటిచెట్టు పెద్ద.
అందరికాళ్లకు మొక్కినా, అత్తగారింటికి పోకతప్పదు !
అందరికీ అన్నం పెట్టేవాడు రైతే.
అందరికీ అన్ని రోగాలు; అడ్డెడు తపేలాకు ఏరోగమూ లేదు.
అందరికీ అమావాస్యగాని, నాకుకూడానా?
అందరికీ నేలోకువ, నాకు నంబి కొండాయ లోకువ. (కొండయ్య)
అందరికీ మంచివాడు అనంతయ్య.
అందరికీ శకునం చెప్పేబల్లి తాను పోయి కుడితిలో పడ్డట్టు.
అందరిపుణ్యాన ఆలాయె; కొందరిపుణ్యాన కొడుకాయె.
అందరూ అందల మెక్కితే మోసేవా రెవరు?
అందరూ అహింసాపరులే అయితే కోడిపెట్ట యాడ పోయినట్లు?
అందరూ ఆబుర్రలో విత్తనాలే.
అందరూ నవ్వినట్లే నేనూ నవ్వితే, నాపైబడెనమ్మా నాలుగుసుస్కానీల దండుగ!
అందరూ శ్రీవైష్ణవులే, బుట్టెడు రొయ్య లెగిరిపోయాయి.
**అందరూ పల్లకీ ఎక్కితే మోసేవారెవరు?**
అందరూ మంచాల దగ్గరకు వెళ్లేవరకు, మేము కంచాల దగ్గరకైన వెళ్లమా !
అందరూ మాటలు చెప్పేవారేకాని, ఆపూటకు బత్తె మిచ్చేవారు లేరు.
అందానికి గోవింద గంతులు !
అందరూ ఒక ఎత్తు అయితే అగస్త్యుడు ఒక ఎత్తు, అతని కమండలం ఒక ఎత్తు.

అందానికి నన్ను రాగానికి మాఅప్పను చెప్పుకోవాలి అన్నదట ఒంటె.
(గాడిదను)

అందానికి పెట్టిన సొమ్ము ఆపదకు అడ్డం వస్తుంది.

అందానికి రెండు బొందులు; ఆటకు రెండు తాళాలు. (తాళిబొట్టు)

అందాలు నావి – సంబరాలు నీవి.

అందాల పురుషుడికి రాగిమీసాలు.

అందితే అందివచ్చినట్లు, అంది రాకపోతే అందిరానట్లు.

అందితే జుట్టు, అందకుంటే కాళ్లు. (శిగ)

అందితే తియ్యన – అందకున్న పుల్లన.

అందిన సిగ – అందుకున్న కాళ్లు.

అందులో పస లేకున్నా గదిలో మంచం వేయుమన్నట్లు.

అందులో పస లేకున్నా 'ఆట' రా పూజారీ ! అన్నదట !

అందులో పస లేదు, గంజిలో వార్చు మన్నట్లు.

అంధునకు అద్దం చూపినట్లు.

అంధునికాలు పంగునకు ఆధారమైనట్లు.

అంధునికి కొరకే వెన్నెల.

అంధులలో ఏకాక్షి గొప్ప.

**అంపబోయిన అల్లీసాహేబు, పిలువబోయిన పీరుసాహేబు ఫికరు లేదు.**

అంబటిఏరు వచ్చింది అత్తగారూ ! అంటే కొలబుర్ర నాచేతిలో ఉన్నది కోడలా! అన్నదట !

అంబటి ఆశ ! మీసాలకు ఆశ !

అంబటికి ఉప్పు అబ్బదంటే, పిండివంటమీదపోయిందట మనసు !

అంబడిపూడి అప్పయ్యదీ బట్టతల, నా మగనిదీ బట్టతల. అప్పయ్యది ఐశ్వర్యపు బట్టతల అయితే నా మగనిది పేను కొరికిన బట్టతల.

అంబలా అంటే ముఖాలే చెబుతాయి అన్నట్లు.

**అంబలి తాగేవానికి మీసా లెత్తే వాడొకడు !**

అంబలి తాగితే ఆరప్పు, అన్నం తింటే మూడప్పు.

అంబలిలో అప్పడాలు నంజుకున్నట్లు.

అంభంలో కుంభం, ఆదివారంలో సోమవారం.

అ-అంటే అపశబ్దం, నారాయణ అంటే బూతు.

ఆఆలు రావు, అగ్రతాంబూలం మీదే ఆశ.

అకటావికటపు రాజుకు అవివేకి ప్రధాని, చాదస్తపు పరివారం.

అక్క ఆరాటమేకాని బావ బతకడు.

అక్క కుంటే అరితికి లేదు; చెల్లెలి కుంటే చేతికి లేదు. (చేతికి)

అక్క చుట్టమైతే, లెక్క చుట్టమా!

అక్క చెల్లెళ్ళకు అన్నం పెట్టి లెక్క రాసినట్లు.

అక్కన్న అద్దంకి పోనూపోయాడు; రానూ వచ్చాడు. చేసింది ఏమీలేదు.

అక్కన్న మాదన్నగార్లు అందల మెక్కితే సాటికి సరప్ప చెరువుకట్ట ఎక్కాడట !

అక్క పగ, బావ మంచి సరికి సరి.

అక్క బిడ్డఅని తిట్టరాదు; గర్భిణి అని కొట్టరాదు.

అక్క మనది అయితే, బావ మనవాడా?

అక్కమ్మ గుమ్మాలు ఎక్కాలేము, దిగాలేము.

అక్కమ్మ శ్రాద్ధానికి అధిశ్రవణం.

అక్కర ఉన్నంతవరకు ఆదినారాయణ - అక్కర తీరితే గూదనారాయణ.

అక్కరకురాని చుట్టం అక్కరలేదు, మొక్కితే వరమీయని దేవుడక్కరలేదు.

అక్కరకు వచ్చినవాడే అయినవాడు.

అక్కరకు ఒదగని అర్థమెందుకు?

అక్కర తీరితే అల్లునితో పనేమి?

అక్కర తీరితే అల్లుడు తొత్తుకొడుకు.

అక్కలు లేచేవరకు నక్కలు కూస్తాయి.

**అకాలపువాన, ఆరికలకూడు.** (ఒక రకం పంట)

అక్కాజిపల్లి అంతాతిరిగినా అరదుడ్డే గోవిందా !

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Telugu+Sametalu+Navaratna+BookHouse**

* * *